

తహశీల్దార్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రూ.35 లక్షల ఎంఎల్‌సి నిధులతో కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వెనక నూతన భవన నిర్మాణానికి బుధవారం ప్రభుత్వ విప్, నర్సాపురం ఎంఎల్‌సి పుదురుపాటి ప్రసాదరాజు, సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ కృతికా శుక్లా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కుడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళదీప్తి, అర్బన్ తహశీల్దార్ సతీష్, స్మార్ట్ సిటీ ఎస్‌ఇ సత్యకుమారి పాల్గొన్నారు.

విద్యాదీవెన 4వ విడత విడుదల

ప్రజాశక్తి - కాకినాడ

2022, జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన నాలుగో విడత ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నమయ్య జిల్లా, మదనపల్లిలో బుధవారం ప్రారంభించారు. కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్‌లో జగనన్న విద్యా దీవెన జిల్లాస్థాయి కార్యక్రమానికి కలెక్టర్ కృతికా శుక్లా, జడ్‌పి చైర్పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్పర్సన్ ఆవాల రాజేశ్వరి, కుడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళదీప్తి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఫీజు మొత్తాన్ని జమచేసిన అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం మెగా చెక్కును విద్యార్థులకు అందించారు. అనంతరం కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ గొప్ప ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జగనన్న విద్యా దీవెన పథకాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు కెరీర్ వరంగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.



మెగా చెక్కును అందజేస్తున్న కమిషనర్ రమేష్, అధికారులు

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన పథకం నాలుగో విడత కింద కాకినాడ జిల్లాలో 48,869 మంది ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, ఈబీసీ, క్రిస్టియన్, ముస్లిం మైనారిటీ, కాపు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 29.35 కోట్లు జమవుతున్నట్లు తెలిపారు. ఫీజు మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం తల్లిదండ్రులు ఫీజును కాలేజీల్లో చెల్లించడం వల్ల తమ పిల్లల చదువు గురించి, కళాశాలల్లో సౌకర్యాల గురించి తెలుసుకునే అవకాశం తల్లిదండ్రులకు లభించిందని దీంతో కళాశాలల్లో జవాబుదారీతనం పెరిగిందని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జె.రంగలక్ష్మీదేవి, జిల్లాలోని వివిధ ప్రాంతాల విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

- రూ.3.82 కోట్లతో 5840 మందికి లబ్ధి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పేద విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం అమలు చేస్తున్న జగన్న విద్యాదీవెన కార్యక్రమం ఆసరాగా నిలుస్తుందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ పేర్కొన్నారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో కాకినాడ సిటీ నియోజకవర్గ జగనన్న విద్యాదీవెన కార్యక్రమం బుధవారం జరిగింది. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా కాకినాడలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కె.మయూరి స్థానిక లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగరంలో 5,840 మంది విద్యార్థులకు సంబంధించి రూ.3 కోట్ల 82లక్షల 33వేల 286 లను ఖాతాల్లో జమ చేసినట్లు కమిషనర్ చెప్పారు. జిల్లా బీసీ సంక్షేమాధికారి కె.మయూరి మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువు చదవాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి కోర్సులు చదివే పేద విద్యార్థులకు కళాశాలలో చెల్లించాల్సిన పూర్తి ఫీజులను చెల్లిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మెగా చెక్కును అందజేస్తున్న జడ్‌పి చైర్మన్ వేణుగోపాలరావు, కలెక్టర్ కృతికా శుక్లా

- పేద విద్యార్థుల భవితకు విద్యా దీవెన దోహదం

ప్రజాశక్తి - పెద్దాపురం

పేద విద్యార్థుల ఉజ్వల భవితకు విద్యా దీవెన ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. పెద్దాపురం మండలం దివిలి కిడ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 4వ విడత విద్యా దీవెన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో 5,892 మంది విద్యార్థులకు ఇది పథకం ద్వారా రూ.3 కోట్ల 75 లక్షలు విద్యార్థుల తల్లి ఖాతాల్లో నగదు జమ చేసినట్టు తెలిపారు. ఈ సభలో కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



బేవరేజ్ కార్మికులతో కలిసి ధర్నా చేస్తున్న స్వరూపరాణి

కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వరూపరాణి

ప్రజాశక్తి -సామర్లకోట

కార్మికుల న్యాయమైన డిమాండ్లను తీర్చే బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.స్వరూప రాణి అన్నారు. బుధవారం స్థానిక ఎంఎల్ డిపో ఎదుట బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వద్ద సభ్యులు విప్పర్తి కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ కార్మికులు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అను గుణంగా మాత్రమే బాక్స్‌కు రూ.3 అడిగారని దీనిని కూడా ప్రభుత్వం గానీ సిగ్మా కంపెనీ యాజమాన్యం గాని ఎందుకు పట్టించుకోవడం లేదో తెలపాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న కార్మికులకు మాత్రం న్యాయం చెయ్యకపోవడం దారుణమని అన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి స్పందించి కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలని లేనిపక్షంలో కార్మికులకు అవసరమైన సౌకర్యాలను కల్పిం చాలని ఆమె డిమాండ్ చేశారు. లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బాలం శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాద్ రావు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాళం సత్యనారాయణ, నారపాటి వీరపారావు ఉపాధ్యక్షులు బుర్రే ఆదినారాయణ, వి. అప్పలరాజు నాళం సత్యనారాయణ వప్పు సత్తిబాబు, వెన్నెల గోవింద్, నాళం తిరుమల రావు, నక్క ఈశ్వర్రావు, ఎ అర్జున్, బర్రె శ్రీనివాసు, వీర అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ మాని చదువుపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి- రౌతులపూడి

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని అన్నవరం ఎస్‌ఐ శోభన్‌కుమార్ అన్నారు, రౌతులపూడి శ్రీ సూర్య డిగ్రీ కళాశాల విద్యా ర్థులతో బుధవారం ర్యాగింగ్, డ్రగ్స్ అనే అంశాలపై విద్యా ర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దోగా రఘురామకృష్ణ, అధ్యాప కులు శివప్రసాద్ రాజుబాబు, శ్రీకాంత్ గిరీశా కుమారి ఉన్నారు.

అరెస్టు చేసిన ఉపాధ్యాయులను విడుదల చేయాలి

-సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్రంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన పిఎఫ్, డిఎ అరియర్స్ తదితర ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని బుధవారం విజయవాడ ధర్నా చౌక్‌లో ఉపాధ్యాయులు తలపెట్టిన ధర్నాను అడ్డుకుని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, అరెస్టు చేసిన ఉపాధ్యాయులను విడుదల చేయాలని సిపిఐ(యం) జిల్లా కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్ మాట్లా డుతూ పిఆర్‌సి చర్చల సంద ర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు 650 కోట్లు మార్చి 2022నాటికి క్లియర్ చేస్తామని మంత్రివర్గం ఉప సంఘం సమక్షంలో ఆర్థిక శాఖ అధికారులు హామీ ఇచ్చారన్నారు. కానీ నేటి వరకు పూర్తి బకాయిలు చెల్లించలేదన్నారు. మంజూరైన పిఎఫ్, తదితర లోన్లు జమ చేయకపోవడం, సిపిఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించక పోవడం, రిటైర్ అయిన వారి బెనిఫిట్స్ చెల్లించకపోవడం తదితర సమస్యలపై యుటిఎఫ్ జిల్లాల్లో ధర్నాలు నిర్వహించి విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేస్తుంటే పోలీసులు ధర్నాను అడ్డుకుని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్.వి. ప్రసాద్, అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లుతో సహా 250 మందికిపైగా అరెస్టు చేశారన్నారు. ముందురోజు జిల్లాల్లో ఉపాధ్యాయులకు నోటీసులు ఇచ్చారని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు న్యాయంగా చెల్లించ వలసిన బకాయిలు చెల్లించ కుండా వారిపై నిర్బంధాన్ని ప్రయోగించడం గర్హనీయమన్నారు. మంత్రి బొత్స ఉద్యోగులు కాళ్ల బేరానికి రావాలని బెదిరించడం చూస్తే ప్రజాస్వామ్యం ఖూనీ చేయబడుతోందని, బెదిరింపులతో పాలన ఎంతో కాలం సాగదని హెచ్చరించారు.అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తోందని రాజశేఖర్ తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల డిమాండ్స్‌కు తమ సంపూర్ణ మద్ధతును సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం రాజశేఖర్ ప్రకటించారు.

అక్రమ అరెస్టులకు నిరసనగా యుటిఎఫ్ ర్యాలీ

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన పిఉద్యోగులకు చెల్లించాల్సిన పిఎఫ్, డిఎ తదితర ఆర్థిక బకాయాలను వెంటనే చెల్లించాలని విజయవాడ ధర్నా చౌక్‌లో ఉపాధ్యాయుల తలపెట్టిన ధర్నా చౌక్ ను అడ్డుకొని ఉపాధ్యాయులను అరెస్టులు చేయడం బాధాకరమని యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఐ.ప్రసాద్ రావు తీవ్రంగా ఖండించారు. బుధవారం కాకినాడ ఇంద్ర పాలెం అంబేద్కర్ సెంటర్ నుంచి కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన జాగా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ సతీష్‌కు వినతి పత్రం అందించి తిరిగి యుటిఎఫ్ కార్యాలయం చేరుకుని నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. యుటిఎఫ్ నాయకులు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి సిఐటి నాయకులు మద్దతు పలికి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రసాదరావు, గౌరవ అధ్యక్షులు టి అన్నవరం, ట్రెజరర్ గణేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను చెల్లించాలని నిరసన చేపడితే అక్రమ అరెస్టు చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. కనీసం ఉపాధ్యాయులను కూడా చూడకుండా ఇష్టాను సారం పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. చిన్నపాటి కారణాలతో చేస్తున్న సస్పెండ్లు మానుకోవాలన్నారు. డిఎ, బకాయిలను బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు దువ్వ.శేష బాబ్జి, కాకినాడ నాగర అధ్యక్షులు పలివెల వీరబాబు, జిల్లా యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న యుటిఎఫ్ నాయకులు,

క్లీన్ ఆంధ్రప్రదేశ్‌కు సహకరించండి

- నగరపాలక సంస్థ కమిషనర్ రమేష్


ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పరిశుభ్రమైన, ఆరోగ్యకర వాతావరణాన్ని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం సంకల్పించిన క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ కు ప్రజలంతా సహకరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన కాకినాడ నగరంలోని శ్రీనగర్, సాంబమూర్తి నగర్, అమ్మమ్మగాటి సెంటర్లలో పర్యటించి, తడి- పొడి చెత్త సేకరణ తీరు, ప్రజలు చెత్తను విభజించి ఇస్తున్న విధానాన్ని పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా తడి- పొడి చెత్త, హానికర వ్యర్థాలను వేర్వేరుగా విభజించి ఇచ్చేందుకు డస్ట్ బిన్లను సమకూర్చడంతోపాటు హూపర్ టిప్పర్ వాహనాలను కూడా సమకూర్చామన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించి చెత్తను రోడ్ల పైన, డ్రైన్‌ల లోను వేయకుండా ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు మాత్రమే అందజేయాలని కమిషనర్ కోరారు.

పశువులను కట్టడి చేయండి

పశువులవిచ్చలవిడి సంచారాన్ని ఏమాత్రం అనుమతించబోమని నగర పాలక సంస్థ కమిషనర్ రమేష్ స్పష్టం చేశారు. ఎన్నిసార్లు హెచ్చరించినా కొంతమందిలో మార్పు రావడంలేదని,పశువులను రోడ్లపైనే వదిలిపెడు తున్నారన్నారు. పశువుల వల్ల రహదారులపై ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. పశువుల యజమానులు తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్టూ'నిజం'



పథకాల అమలు కష్టంగా ఉందట.. అందుకే రోజుకో సలహా ఇస్తున్నారు..!!

అధికారులపై సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసాభాసగా కొనసాగింది. సమావేశానికి పలువురు అధికారులు గైర్హాజరు కావడంతో ఎంఎల్ఎ పెండెం దొరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎంపిడిఒ రామారావు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమా వేశం ఎంపిపి కారే సుధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ పెండెం దొరబాబు హాజరయ్యారు. పలువురు సర్పంచులు ఎంపీటీసీలు గ్రామాల్లో ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై అధికారులు తక్షణమే నివేదిక తయారు చేసి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల నాయకులు మహిళ సర్పంచ్‌ను కించ పరిచే విధంగా వ్యవహరిస్తున్నారని, గ్రామంలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన కనీస సమాచారం తెలియపరచకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొమరగిరి సర్పంచ్ కందేపల్లి సత్యశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు అంతే కాకుండా డ్వాక్రా యనిమేటర్స్ మహిళ గ్రూప్ సభ్యులు నుండి సొమ్ములు వసూలు చేస్తున్నారని అధికారులు దృష్టి సారించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. గోర్స గ్రామంలో 4 అంగన్వాడీ కేంద్రాలకు ఒకటే ప్రభుత్వం భవనంలోను, మిగిలినవి అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని,అద్దె భవనాలు కూడా దొరకడం కష్టంగా ఉందని సర్పంచ్ రొంగలి వీరబాబు సమస్యను వివరించారు. మండలంలో ఉన్న ప్రధాన గ్రామాలను కలుపుతూ విద్యార్థులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సును నడపాలని అధికారులను ఆయన సర్పంచులు కోరారు. సమావేశానికి హాజరుకాని సాంఘిక సంక్షేమ శాఖ, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, సర్వ శిక్ష అభియాన్ శాఖలా అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ రామారావుని ఆదేశించారు. అనంతరం ఎంపిడిఒ రామారావు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. 22-23 సవరణ బడ్జెటు అలాగే 23-24 సంవత్సర అంచనా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టగా సభ్యుల ఆమోదం తెలిపారు. ఈ సంవత్సర కాలంలో సుమారు రూ.28 కోట్ల 56లక్షల 80 వేలు ఆదాయం ఉండగా రూ.28 కోట్ల 56లక్షల 20 వేలు ఖర్చు చేయగా రూ.60,000 మిగులు బడ్జెట్ గా ఉందని తెలిపారు. సమావేశంలో జడ్‌పిటిసి గుబ్బల తులసి కుమార్, వైస్ ఎంపిపిలు చెట్టుబత్తిన సురేష్ కుమార్, మాదిరెడ్డి దొరబాబు, కర్రీ చిన్నారావు,తదితర సభ్యులు పాల్గొన్నారు.

రసభాసగా మండల సర్వసభ్య సమావేశాలు

పరిష్కారానికి నోచుకోని సమస్యలు

- అధికారులను నిలదీసిన అధికార పక్షం

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపాలిటీ పరిధిలో అనేక సమస్యలు ఉండగా వాటిని అధికారులు పరిష్క రించడంలో పూర్తిగా విఫలమయ్యారని తక్షణం సమస్యలను పరిష్కరించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని అధికారపక్ష కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎజెండాలోని అంశాలు చర్చించే సమయంలో పలువురు కౌన్సిలర్లు ప్రజా సమస్యలపై అధికారుల తీరును దుయ్యబట్టారు. మహిళల మరుగుదొడ్ల సమస్యపై 28వ వార్డు కౌన్సిలర్ రత్నం సునీత, పారిశుధ్యం పై ఆవాల లక్ష్మీనారాయణ, కాళ్ల శ్యామల, పిట్టా సత్యనారాయణ, పాగా సురేష్ కుమార్, పితాని కష్ణ, కోఆప్షన్ సభ్యులు దవులూరి సుబ్బారావు, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్ అధికారులను నిలదీశారు. మున్సిపాలిటీలో పన్నుల రూపంలో వసూలు చేయాల్సి ఉండగా అధికారులు ఏమాత్రం స్పందించడం లేదన్నారు. లైసెన్సు లేని డ్రైవర్లను పారిశుధ్య ట్రాక్టర్లపై విధులకుఉపయోగిస్తున్నందున ఈ విషయంలో అధికారుల తీరు మారాలని సభ్యులు హెచ్చరించారు. వార్డులోని సమస్యలపై అధికారుల దృష్టికి తెస్తున్న ఎందుకు స్పందించడం లేదని కౌన్సిలర్లు ప్రశ్నల వర్షం కురిపించారు. దానిపై సభ్యులకు వివరణ ఇవ్వాలని చైర్పర్సన్ అరుణ కష్ణమూర్తి కమిషనర్‌ను ఆదేశించారు.కమిషనర్ నయీం అహ్మద్ వివరణ ఇస్తూ విషయాలన్నిటి పైన సమగ్రంగా ఆలోచించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్టు చెప్పారు. కాగా సమావేశంలో పలు వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి అంశాలను చర్చించి కొన్నింటిని తదుపరి సమావేశానికి వాయిదా వేశారు. సమావేశంలో అందరూ కౌన్సిలర్లు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నాణ్యమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి - పిఠాపురం

మధ్యాహ్నం భోజన పథకం లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజే యాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సిద్ధు, శ్రీకాంత్ లుడిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని మల్లం, విరవ, విరవాడ గ్రామాల్లోని హైస్కూల్లో విద్యార్థులకు అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. మండలంలో ఉన్న సుమారు 20కి పైగా ఉన్నత పాఠశాలల్లో సుమారు పదివేల మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకం పేరుతో ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి తప్ప అందజేసే మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేదన్నారు. సరైన రుచి, నాణ్యత లేకపోవడంతో సగం మందిపైగా విద్యార్థులు పాఠశాలలో భోజనం చేయలేక అనేకమంది విద్యార్థులు భోజనం చేయకుండా అర్ధ ఆకలితో పాఠశాలలో ఉంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు లోవరాజు, అయ్యప్ప, మణికంఠ, వెంకటేష్, బాజి, చిన్ని, ప్రసన్న ఉన్నారు.

సంచులు సకాలంలో సరఫరా చేస్తాం

ప్రజాశక్తి - కాజులూరు

ధాన్యం బట్వాడాకు సంచులు సకాలంలో సరఫరా చేయడం జరుగుతుందని సివిల్ సప్లయిస్ డి.ఎం. డి.పుష్పమణి తెలిపారు. బుధవారం కాజులూరు మండలంలోని కుయ్యేరు, కోలంక రైతు భరోసా కేంద్రాలను పుష్పమణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా సంచులు అందిచనున్నట్టు తెలిపారు. చిన్న రైతులు ధాన్యం అమ్మకానికి ఇబ్బందులు పడుతున్నారని తన దష్టికి వచ్చిందన్నారు. చిన్న రైతులు వారి ధాన్యానికి సరిపడా వాహనాలను ఏర్పాటు చేసు కొన్నట్లయితే దానికి కిరాయి, హమాలీ చార్జీలు రైతులు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. జిల్లాలో రెండు లక్షల 41 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 52 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు ఆమె తెలిపారు. రైతులు ఎవరు కంగారుపడి ధాన్యాన్ని దళారులకు అమ్మ వద్దని డిఎం పుష్పమణి సూచించారు. ఆమె వెంట తహశీల్దార్ సత్యనారాయణ సచివాలయ వ్యవసాయ శాఖ సహాయకులు ప్రసాద్, సురేష్, కోలంక సహకార సంఘ అధ్యక్షులు వత్సవాయి రామకృష్ణంరాజు, సహకార సంఘ కార్యదర్శి రామన్న సహకార సంఘ గోవిందరాజు, లక్ష్మీపతి రాజు రెవెన్యూ సిబ్బంది పలువురు రైతులు, కౌలురైతులు పాల్గొన్నారు.



కోలంక సహకార సంఘం వద్ద మాట్లాడుతున్న డి.ఎం. పుష్పమణి



ఎంఎల్ఎ దొరబాబుఉ వినతిపత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

డిగ్రీ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని వినతి

- ఎంఎల్ఎ దొరబాబుకు ఎస్‌ఎఫ్‌ఐ వినతి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని ఎస్‌ఎఫ్‌ఐనాయకులు బుధవారం ఎంఎల్ఎ పెండెం దొరబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడు మండలాల విద్యార్థినీ, విద్యార్థులు చుదువుకునే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం లేకపోవడం వలన షిఫ్టులు వారీగా కళాశాల నిర్వహించడం వల్ల తరగతి గదులు సరిపోవడం లేదని, అన్ని సబ్జెక్టు లకు క్లాసులు నిర్వహించు కోవడానికి వీలుకావడం లేదన్నారు. నిధులు కేటాయించిన ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు చేపట్టలేదన్నారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి తక్షణమే పూర్తిస్థాయిలో భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్ష కార్యదర్శులు సిద్ధు, శ్రీకాంత్ కమిటీ సభ్యులు లోవరాజు, అయ్యప్ప, ప్రేమ్, ప్రకాష్, వెంకటేష్, రాజేష్, శ్రీరామ్, తదితరులు ఉన్నారు.



రక్తదాన శిబిరంలో ఎంఎల్‌సి చిక్కాల, దాట్ల

బాబీ పుట్టిన రోజున మెగా రక్తదానం

. ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలం పి. మల్లవరం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, టిడిపి నాయకుడు లయన్ ధూళిపూడి వెంకటరమణ(బాబీ) పుట్టినరోజు సందర్భంగా పి. మల్లవరం ఆయన స్వగృహంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, టిడిపియ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబి 78వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి, వేలూరి సూర్యనారాయణ, దత్తు వాడ్రేవు వీరబాబు, ఉంగరాల బూరిబాబు, సత్యనారాయణ, బాబి మిత్రమండలి సభ్యులు చంటి, సుబ్రమణ్యం, మురళి ,సత్తికొండ, పాపారావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గుత్తుల వెంకట రమణ, పాండురంగ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంఎల్ఎ శంకుస్థాపన

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట కమ్యూనిటీ హాల్ నిర్మాణం వలన క్రైస్తవ సోదరులకు ఎంతో ఉపయోగపడుతుందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. మండల మైనార్టీ కోఆప్షన్ సభ్యుడు రూ.50 లక్షల మైనార్టీ నిధులను వెచ్చించి జగ్గంపేటలోని క్రైస్తవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంగళవారం ఎంఎల్ఎ చంటిబాబు శంకుస్థాపన చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పేద నిరుపేద మధ్యతరగతుల వారి వివాహ సమయంలో పడుతున్న ఇబ్బందు లను గుర్తించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహాయంతో మైనార్టీ నిధులను ఈ నిర్మాణానికి ఉపయోగించనున్నట్టు ఆయన తెలిపారు. యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆఫ్ లీగల్ అడ్వైజర్ రెవరెండ్ బాబు కుమార్ పాల్ ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమానికి జగ్గంపేట కిర్లంపూడి ఎంపిపిలు అత్తులూరి నాగబాబు, తోట రవి, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి హేమ శైలు బాబు, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, మాజీమంత్రి తోట నరసింహం తనయుడు తోట రాంజీ, జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జి పాఠం శెట్టి సూర్యచంద్ర, జగ్గంపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి మరోతి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ చంటిబాబు, డాక్టర్ కుమార్ పాల్



గండేపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జడ్‌పిటిసి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు

పలువురికి జెడ్‌పిటిసి పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నందిపాటి బుల్లి వీరమ్మ అనారోగ్యంతో మతి చెందడంతో బుధవారం వారి కుమారులు నందిపాటి రమణారెడ్డి, రాంబాబులను జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మల్లేపల్లి గ్రామానికి చెందిన గొర్రెల అప్పలకొండ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుమారుడు మాజీ సొసైటీ సెక్రటరీ రామకృష్ణను పరా మర్శించారు. ఆయన వెంట సంకపల్లి రమేష్, పైపూరి సారంగబాబు, పలువురు ఉన్నారు.



ప్రతిపాడులో ప్రచార రథంపై ప్రచారం చేస్తున్న వరుపుల రాజా, టిడిపి నాయకులు

ప్రభుత్వ వైఫల్యాలపై టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పాలక ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎండగట్టేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వరుపుల రాజా అన్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా తయారు చేసిన ప్రచార రథాన్ని ఆయన ప్రత్తిపాడులో బుధవారం ప్రారంభించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ఆర్భాటం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజలకు ఉపాధి అందించే పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఫల్యాలను మరుమూల ప్రాంతాల ప్రజలకు సైతం తెలియజేసేందుకు ప్రచార రథం వినియోగిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



లింగంపర్తిలో వైసిపి సమావేశంలో వరుపుల సుబ్బారావు

మాజీ ఎంఎల్ఎ ఇంట కోలాహలం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలం లింగంపర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు గృహం బుధవారం కోలాహలంగా మారింది. వైసిపి అధిష్టానం వరుపుల సుబ్బారావును అనపర్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా నియమించారు. దీంతో వైసిపి అసంతృప్తి వర్గంతో పాటు మాజీ ఎంఎల్ఎ ముఖ్య అనుచరులు లింగంపర్తికి క్యూ కట్టారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ఉండి 2024లో ప్రత్తిపాడు నియోజకవర్గానికి వైసిపి జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. ఏలేశ్వరం, రౌతులపూడి ఎంపిపిలు గొల్లపల్లి బుజ్జి, మల్ల రాజ్య లక్ష్మి, వైకాపా నియోజకవర్గ బీసీ నాయకుడు వాసిరెడ్డి జమీల్, కొవ్వూరి బాబ్జీ, ఒలేటి చంటిబాబు, సర్పంచులు ఎంపిటిసిలు ఎంఎల్ఎని కలిసిన వారిలో ఉన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతి రైతు తక్కువ ఖర్చుతో తయారయ్యే సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన కలిగి ఉండాలని ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త నరేసింహారావు అన్నారు. ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంలో రైతులకు నిర్వహించిన పొలంబడి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సేంద్రియ పద్ధతిలో తయారు చేసిన ఎరువులు వినియోగించి తక్కువ ఖర్చుతో న్యాయమైన దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. మరో శాస్త్రవేత్త శర్మ మాట్లాడుతూ కోతల నివారణకు సోలార్ ఫెన్సింగ్ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఎడిఎ మాధవి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో సొంత విత్తనాలు ఉత్పత్తి, విక్రయాన్ని చేసుకోవాలన్నారు. ఎ.ఇ వై గంగా ధర్ రైతులకు జీవామృతం తయారీ ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో వీఎ గణేష్, సిబ్బంది గణేష్, ప్రసాద్, మల్లేశ్వర, మణికంఠ, భువనేశ్వర్ ఉన్నారు.

పాదయాత్ర చేసిన శ్రీనుకు సన్మానం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లికి చెందిన కట్టా శ్రీనివాస్ ఐటీవల గండేపల్లి నుండి శబరిమల వరకు సుమారు 1500 కిలో మీటర్లు 36 రోజుల్లో పాద యాత్ర పూర్తి చేసి సొంత ఊరు గండేపల్లి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద కట్టా శ్రీనివాస్‌కు మేళ తాళాలతో బొల్లంరెడ్డి రామకృష్ణ, చిటికెల కన్నబాబు ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో రెడ్డి, సానిపిని తారకం, వీర మల్ల బ్రహ్మానందం, తణుకు రామచంద్ర రావు, చిన్నులు పలు వురు ఉన్నారు.



శ్రీనును సన్మానిస్తున్న గ్రామస్తులు

గృహ నిర్మాణాలకు రుణాలివ్వండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు పథకంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలతోపాటు టిడ్కో ఇళ్ల నిర్మాణా లకు రుణాలు మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ కార్పొరేషన్ కార్యాల యంలో బుధవారం బ్యాంకర్ల సమావేశంలో కోరారు. ప్రధానంగా కాకినాడలో 2056 టిడ్కో ఇళ్లకు సంబంధించి 1500 మందికి ఇప్పటికే రుణాలు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం ఇంకా 300 మందికి రుణాలు మంజూరు కావాల్సి ఉందని కమిషనర్ చెప్పారు. వీరందరికీ ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా రుణాలు మంజూరు చేస్తే టిడ్కో నివాసాలు వద్ద మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేసి వచ్చే మార్చి నాటికి లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా పావలా వడ్డీ రుణాలు మంజూరు విషయంలో కూడా బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. ప్రస్తుతం సుమారు 4వేల మందికి ఎస్‌హెచ్‌జి లింకేజీ ఇచ్చారని, మరో 5వేల మందికి ఇవాల్సివుందన్నారు. ఈ విషయంలో బ్యాంకర్లు తగిన సహకారం అందించి ప్రభుత్వ పథకాలు అమలులో తగిన సహకారం అందించాలన్నారు. సమావేశంలో మెప్మా పీడీ ప్రియంవద, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్ఎస్ ప్రసాద్, సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకటరాజు, సివోలు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం పటవల పంచాయతీలోని బీసీ పేటలో రాయుడు వారి ఇంటి వద్ద నుంచి దంగేటి సత్యనారాయణ ఇంటి వరకు నిర్మించబోయే డ్రైనేజీ నిర్మాణానికి ఎంపిపి రాయుడు సునీత శంకుస్థాపన చేశారు. పటవల గ్రామ పంచాయతీ నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు మూడున్నర లక్షలతో ఈ డ్రైనేజీని నిర్మించనున్నట్లు సర్పంచ్ పినిపోతు చిన కామేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కొప్పిశెట్టి వెంకట్, ఎంపీటీసీ సభ్యులు తణుకు వరలక్ష్మి, సత్తిబాబు, ఉప సర్పంచ్ చెక్కపల్లి లక్ష్మణ్, గ్రామ కమిటీ కన్వీనర్ కాల వెంకటరమణ, పటవల హై స్కూల్ పేరెంట్ కమిటీ చైర్మన్ నరాల శ్రీనివాస్, కోటికలపూడి చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కోరంగి రోప్ వే బ్రిడ్జి పరిశీలన

అనంతరం కోరంగి రోప్ వే బ్రిడ్జిని ఎంపిపిడ రాయుడు సునీత బుధవారం అధి కారులతో కలిసి పరిశీలించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కోరంగి ఎంపీటీసీ పోతుల రత్నకుమారి రోప్ వే బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని లేవనెత్తిన విషయంపై ఎంపిపి రాయుడు సునీత స్పందించారు. మండల ఇంజనీర్ నరహరితో కలిసి బుధవారం రోప్ వే బ్రిడ్జిని పరి శీలించి తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. వంతెనకు పలుచోట్ల తాళ్లు దెబ్బతిన్నాయని, రంగులు వేయించాలని గ్రామస్తులు, స్థానిక సర్పంచ్ పెయ్యల మంగేష్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, స్థానిక నాయకులు కొపనాతి నాగరాజు, దడాల పండు, నల్లి ఈశ్వరరావు, నామాడి అబ్బాయి, రొక్కం లోవరాజు, సంగాడి శ్రీనివాసు,రేకాడి వెంకటేశ్వర్లు, పెయ్యల శ్రీనివాస్ పాల్గొన్నారు.



కోరంగి రోప్ వే బ్రిడ్జి పరిశీలిస్తున్న ఎంపిపి సునీత, అధికారులు

గడప గడపకూ..

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ 16వ డివిజన్ ఏటిమొగలో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖం రెడ్డి బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివిధ అభివృద్ధి, సంక్షేమ,నవరత్న పథకాలద్వారా గడచిన మూడున్నరేళ్లలో ప్రజలకు అందించిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కొంత మంది ఆకతాయిలు గంజాయి సేవిస్తున్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, ఆ ప్రాంతంలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మీసాల ఉదయ్‌కుమార్, నగర బీసీసెల్ అధ్యక్షుడు పేర్ల రజనీకుమార్, మాజీ కార్పొరేటర్లు పేర్ల జోగారావు, పినపోతు సత్తిబాబు, పసుపులేటి వెంకటలక్ష్మి, సంగాని నందం, కొప్పనాతి నాగసత్యనారాయణ, అధికారులు ఆయన వెంట ఉన్నారు.

ఏలేశ్వరం: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా సచివాలయ సిబ్బంది కషి చేయాలని ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఆదేశించారు. మండలంలోని పేరవరంలో ఆయన బుధవారం గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సునీత ఆయన సచివాలయ, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ బేరి అరవింద కుమార్, వైసిపి మండల ఇంచార్జ్ బదిరెడ్డి గోవిందబాబు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

లోకేష్‌ను కలసిన వెంకట రమణ చౌదరి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా లోకేష్‌ను బుధవారం పెద్దాపురం మాజీ ఎంఎల్ఎ కీ.శే.బొడ్డు భాస్కర రామా రావు తనయుడు బొడ్డు అనంత వెంకట రమణ చౌదరి విజయ వాడలో మర్యాద పూర్వకంగా కలి శారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసా లను, ప్రజా వ్యతిరేక విధా నాలను వివరిస్తూ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పై యువతలో అవగాహన కల్పిం చాలని ప్రభుత్వ వైఫల్యాలను నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని లోకేష్ సూచిం చినట్లు వెంకటరమణ చౌదరి తెలిపారు.



లోకేష్‌తో బొడ్డు వెంకటరమణ చౌదరి



యూనిఫాం పంపిణీ చేస్తున్న స్కూల్ చైర్మన్ రమాదేవి

విద్యార్థినులకు యూనిఫారం పంపిణీ

ప్రజాశక్తి-కరప

రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎలుగుబంట్ల గోపాలకృష్ణ సమకూర్చిన రూ.18 వేల విలువచేసే యూని ఫామ్‌ను బుధవారం నక్కా సూర్యనారాయణమూర్తి ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినులకు పాఠశాల చైర్మన్ రమాదేవి అందించారు. హెచ్ఎం యు. లీలామనోహర్, సర్పంచ్ ఆశాజ్యోతి, పిఎంసి చైర్ పర్సన్ రమాదేవి, పోలిశెట్టి తాటిలు, రాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్స్యకారుడు గల్లంతు

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

ఉప్పాడ పంచాయతీ పరిధిలో గల సుబ్బంపేట కు చెందిన మత్స్యకారుడు గల్లంతైనట్లు బుధవారం స్థానికులు తెలిపారు. ఈ నెల 28వ తేదీన సుబ్బంపేట నుండి బోట్‌లో సుమారు ఎనిమిది మంది సముద్రంపై వేటకు వెళ్లగా చేపలు వేటాడే వల లాగుతున్న సమయంలో ప్రమాద వశాత్తు సముద్రంలో పడి కోడా చిన్న అనే మత్స్యకారుడు గల్లంతయినట్లు తోటి మత్స్య కారులు తెలిపారు. సంఘటన జరిగి రెండు రోజులు కావస్తున్నా నేటికీ ఆచూకీ దొరకలేదని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు .



కోడా చిన్న ఫైల్ ఫోటో




పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నేషనల్ సాఫ్ట్ బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కరప

నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పెద్దాపురపాడు హై స్కూల్ విద్యార్థులు ఇద్దరు బంగారు పతకాలు సాధించారని వ్యాయామ ఉపాధ్యాయులు బీవీవీ ప్రసాద్ తెలిపారు. ఈనెల 25వ తేదీ నుండి కర్నూలు జిల్లా మాంటిసోరి ఏ క్యాంప్ వేదికగా జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడలు జాతీయ స్థాయిలో 22 రాష్ట్రాల బాల బాలికల జట్లు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ బాల బాలికల జట్లు విశేష ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాయి. పెద్దాపురపాడు జడ్‌పి హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి డేగల వీర వెంకట దుర్గాప్రసాద్, బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థిని యామిని బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా వారిని హెచ్ఎం శ్రీనివాస్, ఎన్‌సిసి ఉపాధ్యాయులు టివెంకట్రావు, తదితర ఉపాధ్యాయులు అభినందించారు.



కబడ్డీ టీంకు ఎంపికైన క్రీడాకారులు

'నన్నయ'కబడ్డీ టీంలో సామర్లకోట క్రీడాకారులు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కబడ్డీ జట్టులో కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన శ్రీ భీమేశ్వర స్పోర్ట్స్, రిక్రియేషన్ క్లబ్ క్రీడాకారులు చంద్రశేఖర్, మణికంఠ, రవింద్రనాథ్‌లు ఎంపికయినట్లు వేట్లపాలెం కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీను బుధవారం తెలిపారు. వీరు ఈ నెల 7,8,9 తేదీలలో బెంగుళూరు సిటీ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు తెలుగు టైటాన్స్ కోచ్ సాయి ప్రసాద్, ప్రో కబడ్డీ అంపైర్ బోగిళ్ళ మురళి కుమార్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీను, ఎస్‌బిఎస్ఆర్ క్లబ్ అధ్యక్షులు తాళ్ళూరి వైకుంఠం, క్లబ్ కార్యదర్శి నిమ్మకాయల కిరణ్, క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి గండేపల్లి

గండేపల్లి మండలం పి.నాయకంపల్లి కి చెందిన తాడేపల్లి లావరాజు భార్య పిల్లలతో కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో తన పుట్టింట్లో ఉండి కాపురానికి రావడం లేదు. దీంతో ఈనెల 24న లావరాజు గడ్డి మందు తాగాడు. అప్పటి నుండి కాకినాడ ప్రభుత్వా సుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు తెలిపారు.



నిందితుని సమాచారం చెబితే రూ. 10 వేలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ 3 టౌన్ పరిధిలో సినిమా రోడ్డు కేశవ మిల్క్ షాప్ ప్రాంతంలో గల ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడిన నిందితుడు నగదును దోచుకుపోయాడని, నిందితుని ఆచూకీ తెలిపిన వారికి రూ.10,000 బహుమతితో పాటుగా తెలిపిన వారు వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. నిందితుడి ఛాయా చిత్రం విడుదల చేశామని, సమాచారం తెలిసినవారు కాకినాడ డిఎస్‌పి 9440796505, కాకినాడ 3 టౌన్ ఇన్‌స్పెక్టర్ 9440796542 నంబర్లలో సంప్రదించాలన్నారు.

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం, గుమ్మరేగుల గ్రామ కాపురస్తులు సవరపు ఆమోసు, తండ్రి: రామస్వామి అనే మా తండ్రికి చెందిన దస్తావేజులు మా గ్రామం గుమ్మరేగుల నుండి కొట్టం వెళ్తుండగా మార్గమధ్యంలో దస్తావేజులు పడిపోయినవి. **సర్వే నెంబరు 64/2** కు చెందిన **దస్తావేజు నెంబరు 1365/1995.** సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికితే ఈక్రింది చిరునామాకు అందచేయగలరు.

సవరపు సామ్యేలు
తండ్రి: ఆమోసు, గుమ్మరేగుల
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా
సెల్: 8498027173

పడిపోయినవి

పెద్దాపురం మండలం, గోరింట గ్రామానికి చెందిన చవ్వాకుల రాంబాబు, S/o. పద్మరాజు తెలియజేయునది ఏమనగా, నాకు గోరింట గ్రామంలో సర్వే నెంబరు 148/3లో ఎ. 0-16 సెంట్లు, సర్వే నెంబరు 148/2లో ఎ. 0-68 1/2 సెంట్లు, సర్వే నెంబరు 123లో ఎ. 0-07 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. ఈ భూములకు సంబంధించిన డాక్యుమెంట్ (నెంబరు 1961/2014) తీసుకుని జిరాక్స్ నిమిత్తం పెద్దాపురం మెయిన్‌రోడ్‌లోని జిరాక్స్ షాపుకు ది. 17-11-2022న వెడుతుండగా పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు: **చవ్వాకుల రాంబాబు**
S/o. పద్మరాజు, గోరింట, పెద్దాపురం మండలం
సెల్: 9856753333, 9169567666



ధాన్యం పట్టుబడి ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతు oదని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమలాపురం ఆర్‌డిఒ బి.వసంత రాయుడు సూచించారు. నంగవరంలో రైతు ధాన్యం పట్టుబడి కార్యక్రమాన్ని బుధవారం ఆర్‌డిఒ వసంతరాయుడు, తహశీల్దార్ జె. వెంకటేశ్వరిలు పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఏ ఒక్క రైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువ అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. దళారులు,మధ్య వర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకూడదని ఎటువంటి మోసాలకు తావు ఉండకుండ ఆర్ బి కె లకు ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు.

సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి-రాజోలు

గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు సూచిం చారు. రాజోలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి కేతా శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజోలు నియోజకవర్గానికి విద్యుత్ శాఖ ద్వారా రూ.4 కోట్ల నిధులు ఉన్నాయని, సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది ప్రతిపాదనలు చేసి పనులు ప్రారంభించాలన్నారు. పంచాయతీ పనులకు సంబంధిత రాజ్ శాఖ సహకరించడం లేదని కడలి సర్పంచ్ చొప్పల గుణనాథ్ ఎంఎల్ఎ దృష్టి కి తీసుకురాగా ఎంఎల్ఎ పంచాయతీ రాజ్ శాఖ ఎఇకి పలు చూచనలు చేశారు. గ్రామల్లో పలు శాఖల అంశాల పై చర్చ జరిగిన అనంతరం సమావేశంలో తహశీల్దారు బి.మురళీ ముక్తేశ్వరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు మట్టా శైలజా, ఎంపిడిఒ కుమార్, వైస్ ఎంపిపి లు పొలమూరి శ్యాంబాబు, ఇంటిపల్లి ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

ఆలమూరు డిటికి అభినందనలు

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక డిప్యూటీ తహశీల్దార్‌గా ఎం.జానకి రాఘవ బాధ్యతలు స్వీకరించడంతో ఆమెకు చెముడులంక వైసిపి నేతలు ఆధ్వర్యంలో బుధవారం అభినందనలు తెలిపి సత్కరించారు. ఆలమూరులో ఆర్ఐగా పనిచేస్తున్న ఆమెను డీటీ గా నియమించడంపై పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, నాయకులు అడబాల వీర్రాజు, దొండపాటి చంటి, నాగిరెడ్డి సత్యనారాయణ, తమ్మన హరి, దొండపాటి వెంకట్రామయ్య, రాయుడు వెంకటేష్, సుంకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



డిటి జానకిని సత్కరిస్తున్న దృశ్యం



మ్యాథ్స్ క్లబ్‌లో పాల్గొన్న విద్యార్థులు

తాపేశ్వరం శ్రీచైతన్యలో మ్యాథ్స్ క్లబ్

ప్రజాశక్తి - మండపేట

తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్లో 'మ్యాథ్స్ క్లబ్' ను ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బుధ వారం ఆవిష్కరి ంచారు. ప్రిన్సిపల్ మాట్లా డుతూ గణితంలో విద్యార్థు లకు మెలకువలను పూర్తి స్థాయిలో బోధించడంలో భాగంగా మ్యాథ్స్ క్లబ్ ను ఏర్పాటు చేసామన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులందరు గణితంపై పట్టు సాధించాలని ఉద్దేశ్యంతో ఈ మ్యాథ్స్ క్లబ్ ను నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో ఉన్న మూడుదశలు పూర్తి అనంతరం విజేతలకు తరువాత విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారన్నారు. కార్యక్రమంలో రీజనల్ ఇన్చార్జ్ నరేష్, వైస్ ప్రిన్సిపల్ రాము, ప్రైమరీ ఇన్చార్జ్ ఉమ, డీన్ అరణ్, సి- ఇన్చార్జ్ లీలాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బంకులో గాలి పంపు పరిశీలిస్తున్న అధికారులు

కేశవరం పెట్రోల్ బంక్‌లో తనిఖీలు

ప్రజాశక్తి -మండపేట

కేశవరంలో శ్రీ వెంకట భాగ్యలక్ష్మి ఏజెన్సీస్ పెట్రోల్ బంక్ లో సివిల్ సప్లై అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. కొండ గుంటూరు గ్రామానికి చెందిన వాహనదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎఎస్ఓ ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎయిర్ పంపు పని చేయడం లేదని టాయిలెట్స్ కు వెళ్లనివ్వలేదని సంబంధిత విషయాలపై ఇక్కడ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టామన్నారు. ఆలమూరు, కపిలేశ్వరపురం, మండపేట మండలాల్లో 19 పెట్రోల్ బంకులు ఉన్నాయన్నారు. బంకు యాజమాన్లు నిబంధనలు పాటించుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో అన్ని బంకులను పర్యవేక్షణ చేపడతామన్నారు. ఈయన వెంట ఎంఎస్ఓ సుబ్బరాజు ఉన్నారు.

ప్రమాద బీమా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

టేకి యూనియన్ బ్యాంకు వద్ద బుధవారం మృతుల కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు . మాచర మట్ల గ్రామానికి చెందిన ఖాతాదారుడు గుత్తుల శ్రీనివాస్ నారాయణమూర్తి ఇటీవల మృతి చెందాడు. ఆమె భార్య గుత్తుల లలితకు ఎస్‌యుడి ఇన్సూరెన్స్ ద్వారా రూ.2 లక్షలు అందజేశారు. అలాగే టేకికి చెందిన ఖాతాదారులు చోడే మంగ ఇటీవల మృతి చెందగా ఆమె భర్త లక్ష్మయ్యకు ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కులను బ్యాంక్ మేనేజర్ ఎ.బెనర్జీ, సబ్ మేనేజర్ పి.వాసు అందజేశారు.

ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రధాన ఆర్థిక వనరుల్లో ఒకటైన ఆక్వా రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో అమలాపురంలో ఆక్వా రైతులతో ర్యాలీ ఆందోళన నిర్వహించారు. జిల్లా నాయకులు పంతం నానాజీ, డీఎంఆర్ శేఖర్, అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు, కొత్తపేట ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ముమ్మిడివరం ఇంచార్జ్ పితాని బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ లో డిమాండ్‌లపై వినతిపత్రం సమర్పించారు.



మద్యంబాటిళ్లు ధ్వంసం చేస్తున్నపోలీసు సిబ్బంది

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

జిల్లా ఎస్‌పి సూచనల మేరకు బుధవారం ఎస్ఇబి అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్‌తో పాటు అమలాపురం రూరల్ సిఐ సమక్షంలో రూ.76,400 విలువ చేసే 758 ఐఎంఎల్ బాటిళ్లు, 3 బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ పరదేశి సిబ్బంది తో కలిసి 30 ఎక్సైజ్ కేసులకు సంబంధించిన బాటిళ్లను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. సిఐ,ఎస్ఐ, పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్‌పి అభినందించారు.



సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాఘవరాజు

హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ ప్రారంభం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల కేంద్రంలో ఉన్న జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సైన్స్ ఫెయిర్ ను స్థానికసర్పంచ్ దంతులూరి రాఘవరాజు బుధవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలను రూపొందించారు. కార్యక్రమానికి ముమ్మిడివరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విత్తనాల శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు డిబి.వెంకటరామయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రేవు సొరెడ్డి, హెచ్ఎం వీధి సురేష్ బాబు, రాయపురెడ్డి బాబి, గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

In the Court of the 1st Additional Junior Civil Judge at Tanuku
E.P. No. 47/2022 in O.S. No. 256/2019

Between:
Denduluri Gopalakrishna Murthy ***...DHR/Plaintiff***
AND
1. Daraboina Vasu
2. Sheik Khadar Basha ***...JDRs/ Defendants***

Notice to 1st Jdr:
Daraboina Vasu, S/o. Ramanna, Document Writer, Kadiyam, Kadiyam Mandal.

Whereas the above said DHR filed the above numbered EP for execution of the sale deed and the Hon'ble court was pleased to order notice to the 1st Jdr, but he has been avoiding the notices in the above matter and so the Hon'ble court was pleased to issue notice to the 1st Jdr by way of paper publication and posted the matter to 22-12-2022. Therefore, the 1st Jdr is hereby informed to attend before the above Hon'ble court **on 22-12-2022 by 10.30 AM** either personally or through his pleader and to file his counter. Otherwise, the matter will be decided in his absence.

VEDULA RAMA SASIDHAR
Advoate, Tanuku
Cell: 9397916399

In the Court of the 1st Additional Junior Civil Judge at Tanuku
E.P. No. 48/2022 in O.S. No. 256/2019

Between:
Denduluri Gopalakrishna Murthy ***...DHR/Plaintiff***
AND
1. Daraboina Vasu
2. Sheik Khadar Basha ***...JDRs/ Defendants***

Notice to 1st Jdr:
Daraboina Vasu, S/o. Ramanna, Document Writer, Kadiyam, Kadiyam Mandal.

Whereas the above said DHR filed the above numbered EP for attachment of the amount and the Hon'ble court was pleased to order notice to the 1st Jdr, but he has been avoiding the notices in the above matter and so the Hon'ble court was pleased to issue notice to the 1st Jdr by way of paper publication and posted the matter to 22-12-2022. Therefore, the 1st Jdr is hereby informed to attend before the above Hon'ble court **on 22-12-2022 by 10.30 AM** either personally or through his pleader and to file his counter. Otherwise, the matter will be decided in his absence.

VEDULA RAMA SASIDHAR
Advoate, Tanuku
Cell: 9397916399

3rd Additional Junior Civil Judge Court, Rajamahendravaram
O.S. No. 42 of 2019

Between:
Vijaya Bank, Rajahmundry, Rep. by Chief Manager (now Bank of Baroda) ***...Plaintiff***
AND
To:
1. Maggam Shanti Kiran, S/o. Krishna, Rajahmundry.
3. Maggam Krishna, S/o. Musalayya, Rajahmundry. ***...Defendants 1 & 3***

NOTICE

The above Suit filed by the Plaintiff stands posted to dt. 6-12-2022 for appearance of defendants 1 & 3. The above defendants 1 & 3 have to appear before the above Court on **dt. 06-12-2022 at 10.30 A.M.** and state their objections. Else the matter will be decided in their absence.

MYLAVARAPU SRIMANNARAYANA MURTY
Advocate for Plaintiff
Kambala cheruvu,
Rajahmundry
Rajahmundry
30-11-22
Cell: 9866279439

పత్రికా ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం మండలం, పశువుల్లంక గ్రామ కాపురస్తులు **వలవల నాగభూషణం గారి కుమార్డు వెంకటేశ్వరరావు** గారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా:-

కాకినాడ జిల్లా, తాళ్లరేవు మండలం, యింజరం గ్రామ కాపురస్తులు చిట్టూరి గంగారావు గారి కుమార్డు సూర్యనారాయణ గారు ఈ నోటీసు షెడ్యూలు ఆస్తికి హక్కుదారులై యున్నారనిన్నీ, సదరు ఆస్తి ఆయనకు రిజిష్టర్డు పారీఖత్తు దస్తావేజు రీత్యా ది. 26-04-2019 ద్వారా దఖలు పడినది అని మరియు సదరు ఒరిజినల్ పార్టీషన్ దస్తావేజులు పోయినవని, కనిపించుట లేదని తెలియజేసి యున్నారు. సదరు చిట్టూరి సూర్యనారాయణ గారు మా క్లయింటును ఈ షెడ్యూలు ఆస్తిపై రుణము తనఖా ద్వారా యివ్వమని కోరియన్నారు. సదరు భూమి తాలూకు ఒరిజినల్ దస్తావేజులు లేవని చెప్పినందున సదరు భూమిపై ఎవరికైననూ రుణములు గాని, తనఖాలు, వగైరాలు గాని ఏవిధమైన అభ్యంతరములు యున్ననూ ఈ ప్రకటన తేదీ నుండి ఒక వారం రోజులలోపు మాకు వ్రాతపూర్వకంగా తమ అభ్యంతరములు తెలియజేయవలెనని, లేనియెడల తదుపరి క్లయిములు మా క్లయింటును బైండు చేయజాలవని యింది మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

కాకినాడ జిల్లా, (ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా), తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు ఎస్ఆర్‌ఓ లో చేరిన యింజరం గ్రామం తాలూకు సర్వే నెంబరు 150/1ఎ లో 764.65 చదరపు గజములలో మధ్య 254.88 చ॥గ॥ స్థలము, అందలి గల బంగాళా పెంకుటి ఇల్లు వగైరా.

గ్రంధి వెంకట రామారావు
అడ్వకేట్, ముమ్మిడివరం
ముమ్మిడివరం
29-11-2022
సెల్: 9290286024